www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 13 ఏప్రిల్ 2024
8 పేజీలు







తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

మద్యాన్ని ముందే దాచేశారా.?

- తెరిచిన రెండుమూడు గంటల్లోనే నోస్టాక్ బోర్డులు
- అధికార పార్టీపై వెల్లువెత్తుతున్న విమర్శలు
- బార్లు, బెల్ట్ షాపుల్లో రేట్లు పెంచి అక్రమ అమ్మకాలు
- అమ్మకాలపై దృష్టి సారించిన ఎన్నికల కమిషన్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార పార్టీ తనకున్న అన్ని దారులనూ వెతుక్కుంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మద్యం షాపుల్లో మద్యాన్ని ముందుగానే దాచేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. షాపులను తెరిచిన గంటల వ్యవధుల్లోనే నోస్టాక్ బోర్డులు పెట్టడంతో మందుబాబులు విస్తుపోతున్నారు. రానున్న కాలంలో మందు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించనుంది. ఈ మేరకు అధికారపార్టీ మందును ముందుగానే బ్లాక్ చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోపక్క సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కఠినతరం చేసింది. ఒకపక్క పోలీసుల ద్వారా ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేయిస్తుండగా మరో వైపు మద్యం విక్రయాల నియంత్రణపై దృష్టి సారించింది. ఎన్నికల్లో ప్రలోభాలను దృష్టిలో ఉంచుకుని ఆయా పార్టీలు మద్యం ఏరులై పారించే అవకాశం ఉందన్న సమాచారంతో విక్రయాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసేందుకు ముందస్తుగానే మద్యాన్ని దాచి పెట్టారని విపక్షాలు అధికార పార్టీపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 382 మద్యం షాపులు, 43 బార్లు, వాక్ ఇన్ లిక్కర్ స్టోర్లు ఉన్నాయి. వీటి ద్వారా సాధారణ రోజుల్లో దాదాపు రూ.6 కోట్లు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రత్యేక సందర్భాలు, పండుగల రోజుల్లో రోజూవారీ అమ్మకాలు రూ.10 నుంచి 16 కోట్ల దాటుతోంది. అయితే ప్రతి సంవత్సరం 20 శాతం చొప్పున ఐదేళ్లలో మద్యపాన నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినా



క్షేత్రస్థాయిలో మద్యం అమ్మకాలు మరింత పెరిగాయి.

గతేడాది అమ్మకాలు ప్రకారమే

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మద్యం విక్రయాలపై నిఘా పెట్టింది. గత ఎడాది ఇదే సీజన్లో రోజువారీ అమ్మకాలపై 10 శాతం మించకూడదని ఎన్నికల సంఘం ఆదేశించింది. అమ్మకాల పరిమితి గనుక దాటితే ఖచ్చితమైన వివరణ ఇవ్వాలని షరతు పెట్టింది. దీంతో గత పది రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు సాధారణ రీతిలోనే సాగుతున్నాయి. గత ఏడాది ఇదే రోజున జరిగిన అమ్మకాల వివరాల ఆధారంగా ప్రస్తుతం విక్రయాలు జరపాలని ఆదేశించిన నేపథ్యంలో టార్గెట్ పూర్తయిన వెంటనే సమయానకంటే ముందుగానే సిబ్బంది దుకాణాలను మూసివేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అమ్మకాలు జరపాల్సి ఉంది. ఒకవేళ మధ్యాహ్నంకే టార్గెట్ పూర్తయితే వెంటనే అమ్మకాలు నిలిపివేస్తున్నారు.

ప్రలోభపెట్టే యత్నాలు

ఎన్నికల్లో ప్రలోభాలకు ఆయా పార్టీలు పెద్ద పీట వేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధానంగా మద్యం పంపిణీ ఎక్కువగా ఉంటుంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికే అధికార పార్టీ నేతలు భారీగా మద్యాన్ని దాచి ఉంచినట్లుగా ఆరోపణలు 2లో..



బాలికలదే హవా

ఇంటర్ ఫలితాల్లో 'తూర్పు'నకు 5వ స్థానం


ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బాలికల హవా కొనసాగింది. మొదటి, రెండవ సంవత్సరంలో బాలుర కంటే బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించారు. తూర్పుగోదావరి జిల్లా ఫస్ట్ ఇయర్‌లో 19,039 మంది విద్యార్థులకు 14,357 మంది ఉత్తీర్ణత సాధించారు. 75 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వీరిలో బాలురు 9,278 మంది హాజరు కాగా 6,975 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 9,761 మంది హాజరుకాగా 7,328 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 15,394 మంది హాజరుకాగా 12837 మంది ఉత్తీర్ణత (83శాతం) సాధించారు. బాలురు 7,409 మంది హాజరు కాగా 6,212 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 7,985 మంది పరీక్షలకు హాజరుకాగా 6,625 మందిఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా 75 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 5వ స్థానం, సెంకడ్ ఇయర్ ఫలితాల్లో 83శాతం ఉత్తీర్ణతతో 5వ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ జనరల్ విభాగంలో 1089 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 732 మంది ఉత్తీర్ణత (67.2 శాతం) సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 871 మంది విద్యార్థులు హాజరు కాగా 635 మంది 2లో..

మే 24 నుంచి సప్లిమెంటరీ

ఇంటర్ ఫలితాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కు ఈనెల 18నుంచి 24వ తేదీ వరకు అవకాశం ఉంటుంది. సప్లిమెంటరీ పరీక్షలకు మే 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్‌జెడి శారద ప్రకటనలో తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులతో పాటు మార్కుల ఇంప్రూవ్‌మెంట్ కోరుకునే వారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్టూ'నిజం'



ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియలకు అధికారులు శుక్రవారం శ్రీకారం చుట్టారు. రాజమహేంద్రవరంలోని స్ట్రాంగ్ రూమ్ కమ్ వేర్ హౌస్ గోడౌన్‌లో ఇవిఎంల తొలి విడత రాయండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో ఏప్రిల్ 12, 13 తేదీల్లో రాజమహేంద్రవరంలోని జిల్లా స్ట్రాంగ్ రూమ్ కమ్ వేర్ హౌస్ గోడౌన్‌లో ఇవిఎంల మొదటి ర్యాండమైజేషన్ పనులు ప్రారంభించామన్నారు. ఈ ప్రక్రియలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. తొలుత ర్యాండమైజేషన్‌కి సంబంధించి అనుసరిస్తున్న విధానంపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమగ్ర సమాచారాన్ని అందించారు. జిల్లా స్ట్రాంగ్ రూం సెంటర్‌లో బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్ స్కానింగ్ పనులు అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటికే ఈ కేంద్రంలో భద్రపరచిన జిల్లాకు కేటాయించిన 5,971 బ్యాలెట్ యూనిట్స్, 5,463 కంట్రోల్ యూనిట్స్, వివిప్యాట్ యూనిట్స్ 4,927లను సాంకేతికంగా తనిఖీ చేసి, వాటి పని తీరును నిర్ధరణ చేశామన్నారు. ఆయా యూనిట్స్ పనితీరుపై కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నివేదిక ఇచ్చామన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులకు ర్యాండమైజేషన్ ప్రక్రియను వివరిస్తున్న కలెక్టర్ మాధవీలత

ఒక్కో ఇవిఎంను భద్రపరిచే బాక్సులో 10 యూనిట్స్ ఉంటాయని, వాటిని ఒక టేబుల్ వద్ద కేంద్రీకృతం చేసి, ఒక్కో యూనిట్ ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గానికి చొప్పున 7 నియోజక వర్గాలకు కేటాయించి, వాటికి సంబంధించిన సీరియల్ నంబర్లను స్కానింగ్ చేస్తారనాన్రు. ప్రతి నియోజక వర్గానికి యూనిట్స్ కేటాయించిన తర్వాత వాటినీ ఆయా నియోజక వర్గాల స్థాయిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్‌రూమ్ లకు జిపిఎస్ ట్రాకింగ్ వాహనాల ద్వారా అత్యంత భద్రత మధ్య తరలిస్తామన్నారు. శుక్రవారం పార్లమెంటుకి సంబంధించిన ఇవిఎంల ర్యాండమైజేషన్ చేశామన్నారు.

ఆయా నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్ వద్ద రిటర్నింగ్ అధికారులు కట్టుదిట్టమైన భద్రతా, సి సిటివిలు, అగ్నిమాపక భద్రతా చర్యలు, విజిటర్స్ పుస్తకం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

భారత ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు జారీ చేసే ఆదేశాలను, మార్గదర్శకాలను అనుసరించి 2లో..

ఇంటర్‌లో 'గురుకుల' ప్రభంజనం

ప్రజాశక్తి – గోపాలపురం

ఇంటర్ ఫలితాల్లో గోపాలపురం అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఉమాదేవి తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో కె.కృష్ణవేణి 966 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, బైపిసికి విద్యార్థిని కె.సౌమ్య 964 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. బైపిసిలో మరో విద్యార్థిని జి.మేఘనాశ్రీ 961 మార్కులు సాధించి తతీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. మొదటి సంవత్సరం 80.30 శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. మొదటి సంవత్సరం బైపిసి విద్యార్థిని. నిర్మలకుమారి 429 మార్కులు సాధించగా, ఎంపిసి విద్యార్థిని ఎస్.్ందన 424 సాధించినట్లు తెలిపారు.

యర్నగూడెం కళాశాల విజయఢంకా

ప్రజాశక్తి –దేవరపల్లి రూరల్

దేవరపల్లి యర్నగూడెం జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఎంపిసిలో నూరు శాతం, బైపిసిలో 80శాతం, సిఇసి నూరు శాతం ఫలితాలు సాధించారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఎంపిసిలో 56శాతం, బైపిసిలో 41 శాతం, సిఇసిలో 30 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు. మొదటి సంవత్సరంలో కూడా మెరుగైన ఫలితాలు సాధించడానికి రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి కవల గాయత్రి 810, మొదటి సంవత్సరం బైపిసిలో వై.సింగకావ్య 381, సిఇసిలో అక్కా, బత్తుల అమీకారుణ్య 471 మార్కులు సాధించారు. వీరిని ఎంఇఒ ఎం.తిరుమల దాసు, కెఆర్ఎస్‌వివి.అప్పారావు అభినందించారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో 54 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి – ఉండ్రాజవరం

ఉండ్రాజవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ టు, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు 54 శాతం ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం కెవిఎస్.కె.మాణిక్యాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ప్రారంభమైన కళాశాలలో మొత్తం 13 మంది విద్యార్థినిలు జూనియర్ ఇంటర్ పరీక్షలు రాశారన్నారు. వీరిలో ఏడుగురు ఉత్తీర్ణులయ్యారన్నారు. సిఇసిలో 10 మందికి ఆరుగురు, ఎంపిసిలో ముగ్గురికి ఒకరు ఉత్తీర్ణత సాధించారన్నారు. సిఇసిలో గున్నేపల్లి తన్విక 500 మార్కులకు 371 మార్కులు సాధించిందన్నారు. ఎంపిసిలో ఎం.బి.డి.శిరీష 405 మార్కులు సాధించిన్నారు. వీరిని గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు అభినందించారు.

వెలగపూడి కళాశాలలో 76 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి – చాగల్లు

చాగల్లులో శ్రీ వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో 76 శాతం ఉత్తీర్ణత నమోదైందని ప్రిన్సిపల్ పావని తెలిపారు. 50 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 74 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బైపిసిలో ఎమ్.డి.ఆశియా కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపిసిలో వీరవల్లి దుర్గ టాపర్‌గా నిలిచింది. సీనియర్ ఇంటర్ బైపిసిలో లక్ష్మీలావణ్య, ప్రథమ ఇంటర్ సిఇసిలో కేతా సుభాషిణి మొదటి స్థానంలో నిలిచారని కళాశాల ఇన్‌ఛార్జి రాళ్లపల్లి వరప్రసాద్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- కడియం

ఇంటర్ ఫలితాల్లో కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు అయిన బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపల్ టి.సత్యనారాయణ తెలిపారు. సీనియర్ బైపిసి విద్యార్థిని సుభాషిణి 814 మార్కులు సాధించగా, జూనియర్ ఇంటర్ బైపిసిలో జ్యోతుల మహేశ్వరి 440 మార్కులకు 417 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారన్నారు. ఈ ఏడాది కడియం కాలేజీలో విద్యార్థులు ఆశించిన ఫలితాలను సాధించారన్నారు. అలాగే ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు వచ్చిన వెంటనే మొదటి సంవత్సరం ఇంటర్లో ప్రవేశాలు ఉంటాయని తెలియజేశారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

అభివృద్ధికి చిరునామా టిడిపి

మీడియా సమావేశంలో బుడ్డిగ రాధా, రాజేష్ కన్నా

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

కనీస రాజకీయ అనుభవం లేని వైసిపి నగర అధ్యక్షులు అడపా శ్రీహరి, ఆ పార్టీ నాయకుడు పాలిక శ్రీను జలీమ్ ఫౌడర్ వంటి మేకప్ మాటలు మాట్లాడుతున్నారని టిడిపి నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు రాజేష్ కన్నా ఎద్దేవా చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అడపా శ్రీహరికి రాజకీయ అనుభవం తక్కువన్నారు. తమ నాయకుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు 70 వేలకు పైగా మెజార్టీ వస్తుందని తాము ధీమాగా చెబుతుంటే, వారి నాయకుడు మార్గాని భరత్ రామ్‌కు ఈ ఎన్నికల్లో 30 వేలు మెజార్టీ మాత్రమే వస్తుందని చెప్పడంలో మార్గాని భరత్ రామ్ ఓటమిని ఒప్పుకుంటున్నారన్నారు. కేవలం వెయ్యి మందితో మంజీర కన్వెన్షన్ హాల్లో సమావేశం నిర్వహించి చంకలు బాదుకుంటున్నారని, తాము ఇటీవల మోరంపూడి జంక్షన్ సమీపంలోని జెమినీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఎన్నికల శంఖారావానికి సుమారు 15వేల మంది వచ్చారని గుర్తు చేశారు. ఇలాంటి సమావేశాలు తాము చాలానే నిర్వహించామన్నారు. వైసిపి వారికి ముసళ్ల పండుగ


సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు రాధా

ముందుందన్నారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వైసిపి నాయకులు అసలు ఏం చేశారో వారికైనా తెలుసా అని ప్రశ్నించారు. సుందరీకరణ వేరు... అభివృద్ధి వేరన్న సంగతి గ్రహించాలని సూచించారు. టిడిపిలో ఉన్న సమయంలో హీరోగా ఉన్న పాలిక శ్రీను వైసిపిలోకి వెళ్లాక జీరో అయ్యారన్నారు. సుందరీకరణ చేసి అభివృద్ధి చేశామంటూ వైసిపి చేస్తున్న అసత్య ప్రచారం మానుకోవాలని సూచించారు. మీడియా సమావేశంలో టిడిపి ఎస్‌సి సెల్ నగర అధ్యక్షులు చాపల చిన్నరాజు, జనసేన పార్టీ 8వ డివిజన్ ఇన్‌ఛార్జ్ అక్కిరెడ్డి ప్రసాద్, బిజెపి నాయకులు అధికారి లక్ష్మి పాల్గొన్నారు.

18 నుంచి టైలరింగ్‌లో శిక్షణ

ప్రజాశక్తి –రాజమహేంద్రవరం రూరల్

ధవళేశ్వరంలోని స్థానిక ఆల్కట్ గార్డెన్స్‌లో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళలకు ఈనెల 18 నుంచి టైలరింగ్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తామని డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏడో తరగతి చదివి, వయసు 18 నుంచి 45 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. తెల్లకార్డ్ ఉన్నవారికి మాత్రమే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలంలో పూర్తి వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. వివరాలకు 0883-2420242, 9440414910, 7981335422.నెంబర్లను సంప్రదించాలన్నారు.

గాదెలపాలెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గాదెలపాలెంలో టిడిపి నాయకులతో కలిసి ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ కోడలు జ్యోతుల లక్ష్మీదేవి శుక్రవారం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి మేనిఫెస్టోను వివరించారు. చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి గాను తన మామ జ్యోతులనెహ్రూ ఎంఎల్‌గా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలారి ప్రజా ఆశీర్వాద యాత్ర

ప్రజాశక్తి – చాగల్లు

చాగల్లు గ్రామంలో శుక్రవారం ఒకటవ వార్డులో ప్రజా ఆశీర్వాద కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు గడపగడపకు వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి చేయాలన్నారు. తనను కూడా గెలిపించాలని అభ్యర్థించారు. రాబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ చెల్లింకల దుర్గామల్లేశ్వరరావు, సీనియర్ నాయకులు జుట్ట ఏడుకొండలు, బొర్రా కృష్ణ, కె.శ్రీను, పి.పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి – తాళ్లపూడి

నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని పలువురు ప్రముఖులు అన్నారు. తాళ్లపూడిలో అత్యాధునిక వైద్య సౌకర్యాలతో 50 పడకలతో ఏర్పాటైన శ్రీ ఆర్ఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రెడ్డి దంపతులకు పలువురు గ్రామస్తులు బొకేలతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు సింహాద్రి జనార్ధనరావు గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, ప్రముఖులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి కంఠమణి



రామకృష్ణ అల్లూరి విక్రమాదిత్య మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు, డాక్టర్ ఇ.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


ర్యాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్న కమిషనర్ దినేష్‌కుమార్

ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

రిటర్నింగ్ అధికారులు ఇవిఎం గోడౌన్‌లో మొదటి రాండమైజేషన్ పనులను పర్యవేక్షించారన్నారు. ఇందు కోసం ఆయా నియోజక వర్గాల నుంచి 11 మంది సిబ్బందని నియమించామన్నారు. ఆయా నియోజక వర్గాల వారీగా కేటాయించిన సియులు, బియులు, వివి ప్యాట్‌లను నియోజక వర్గాల వారీగా అందజేయాలని ఇవిఎంల నోడల్ అధికారి, ఆర్‌డిఒ ఎ.చైత్రవర్షిణి కలెక్టర్ ఆదేశించారు.

రాండమైజేషన్ కార్యక్రమంలో ఆర్ఒలు ఎన్.తేజ్‌భరత్, కె.దినేష్‌కుమార్, అశుతోష్ శ్రీవాత్సవ్, జి.నరసింహులు, ఎ.చైత్రవర్షిణి, కెఎల్.శివజ్యోతి, ఎం.మాధురి, ఆర్‌వి.రమణానాయక్, ఎన్‌డిసి ఆర్.కృష్ణ నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఎం.భానుప్రకాష్, పి.సువర్ణ, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మద్యాన్ని ముందే దాచేశారా?

(మొదటి పేజీ తరువాయి)

వినిపిస్తున్నాయి. ఇందుకోసం కొందరు అధికారులు సహకరిస్తున్నట్లుగా విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడిన తర్వాత మద్యం ఏరులై పారించేందుకు అధికార పార్టీ కుయుక్తులు పన్నుతుందని ఎన్నికల సంఘం అధికారులు విస్తతంగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి.

బెల్ట్ లో విచ్చలవిడిగా అమ్మకాలు

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ దుకాణాలు ఉన్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతీ 10 బడ్డీ దుకాణాల్లో 6 షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. అన్ని రకాల బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో లభిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సైతం అందుబాటులో ఉంటుంది. దీనిపై అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ దుకాణాల్లో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విక్రయాలు జరుగుతుండగా బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంటుంది. పైగా ఇప్పుడు ఎన్నికల కమిషన్ నిబంధన ఉండటంతో ప్రభుత్వ దుకాణాలను ఇచ్చిన సమయానికంటే ముందుగానే మూసివేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల్లో నిత్యం మద్యం అందుబాటులో ఉంటుంది.

బాలికలదే హవా...

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తీర్ణత (72.9శాతం) సాధించారు.

15, 18 స్థానాల్లో కాకినాడ జిల్లా

ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కాకినాడ జిల్లా మొదటి సంవత్సరం విద్యార్థులు 15వ స్థానంలో నిలవగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 18వ స్థానానికి పరిమితం అయ్యారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 19,656 మంది హాజరుకాగా 11,873 మంది ఉత్తీర్ణత (60 శాతం) సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 15,969 మంది హాజరుకాగా 11,337 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (71శాతం) సాధించారు. మొదటి సంవత్సరం పరీక్షలకు బాలురు 8,803 మంది హాజరుకాగా 4,800 మంది ఉత్తీర్ణత (55శాతం) సాధించారు. బాలికలు 10,853 మంది హాజరుకాగా 7073 మంది ఉత్తీర్ణత (65శాతం) సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు బాలురు 6,715 మంది హాజరు కాగా 4,475 మంది ఉత్తీర్ణత (67శాతం) సాధించారు. బాలికలు 9,254 మంది పరీక్షలకు హాజరుకాగా 6861 మంది ఉత్తీర్ణత (74శాతం) సాధించారు. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవతరం పరీక్షలకు బాలురు 675 మంది హాజరుకాగా 307 మంది ఉత్తీర్ణత (45 శాతం) సాధించారు. బాలికలు 956 మంది హాజరు కాగా 636 మంది (67 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సర పరీక్షలకు బాలురు 450 మంది హాజరు కాగా 278 మంది ఉత్తీర్ణత (62 శాతం) సాధించారు. బాలికలు 671 మంది పరీక్షలకు హాజరుకాగా 544 మంది (81శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు.

17, 16 స్థానాల్లో కోనసీమ జిల్లా

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ సంవత్సరం ఫలితాలలో 60 శాతం సాధించి 26 జిల్లాలలో 17వ స్థానాన్ని, ద్వితీయ సంవత్సర ఫలితా లలో 72 ఉత్తీర్ణత శాతం సాధించి16వ స్థానంలో నిలిచింది జిల్లాలో జనరల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 10,745కు గాను 6,444 మంది ఉత్తీర్ణత (60 శాతం సాధించారు. 4,584 బాలురకు గాను 2,300 మంది ఉత్తీర్ణత (50 శాతం.) సాధించారు. బాలికలలో 6,161మందికి 4,144 మంది ఉత్తీర్ణత (67శాతం) సాధించారు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 8,844 మంది హాజరుకాగా 6,338 మంది ఉత్తీర్ణత (72 శాతం) సాధించారు. 3,522 బాలురకు గాను 2,276 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతా 65శాతం నమోదైంది. బాలికలలో 5,322 మందికి 4062 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా 76శాతం నమోదైంది. ప్రథమ సంవత్సరంలో మొత్తం 10,745 మంది పరీక్ష రాయగా 6,444 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి మొత్తం 8,844 మంది పరీక్షలు వ్రాయగా 6,338 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం పరీక్షలలో 1098 బాలురకు గాను 467 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత 43 శాతం నమోదైంది. బాలికలలో 1319మందికి 887 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా 67 శాతం నమోదైంది. మొత్తం బాలురు బాలికలు కలిపి 2417 కు గాను 1354 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా 56 శాతం నమోదైంది. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 816 బాలురకు గాను 439 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణతా 54 శాతం నమోదైంది. బాలికలలో 963 మందికి 718 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా 75 శాతం నమోదైంది. మొత్తం బాలురు బాలికలు కలిపి 1779 మందికి 1157 మంది ఉత్తీర్ణులయ్యారు.

క్రైం వార్తలు

తనిఖీల్లో రూ.12.32 లక్షల స్వాధీనం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎన్నికల సిబ్బంది శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ 12,32,511 స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో సామర్లకోట మండలం పెద్ద బ్రహ్మ దేవం గ్రామానికి చెందిన సిహెచ్ సత్యనారాయణ మూర్తి వద్ద రూ.5,03,900, ఎల్లా రమేష్ వద్ద రూ.7,28,611 నగదు లభించిందన్నారు .ఈ నగదుకు సంబంధించి వారు సరైన పత్రాలు చూపించకపోవడంతో నగదు సీజ్ చేసి కాకినాడ ట్రెజరీకి జమ చేసినట్లు తెలిపారు.

కోడ్‌ను ఉల్లంఘించిన వాహనాలపై కేసుల నమోదు

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వాహనాలపై పోలీసులు కేసు నమోదుచేశారు. వివరాలు ఇవి.. జగ్గంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఎంసిసి ఇన్చార్జి గండేపల్లి ఎంపిడిఒ గురువారం మధ్యాహ్నం సమయంలో సిబ్బంది సహాయంతో గండేపల్లి మండలం మురారి పోలీస్ చెక్పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేస్తున్నారు. ఈ సమయంలో రెండు వేరు వేరు వాహనాల్లో రాజమహేంద్రవరం వైపు వస్తూ ఒక కారు వెనుక అద్దంపై సిద్ధం అనే స్టిక్కర్ ఉంది. అదేవిధంగా మరొక వాహనం ముందు భాగంలో ఇండిపెండెంట్ జెండా ఫిక్స్ చేసి ఉంది. అదే కారు యొక్క డిక్కీలో ఫ్ల కార్డులు మరియు పాంప్లెట్స్ ఉన్నాయి.దీంతో ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘించినందున ఎంపిడిఒ ఇచ్చిన రిపోర్టుపై కోర్టు ఉత్తర్వులు తీసుకొని గండేపల్లి ఎస్ఐ యన్ రామకృష్ణ శుక్రవారం కేసు నమోదు చేశామని తెలిపారు.

ఏలేరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం అప్పన్నపాలెం వారధి సమీపంలో ఏలేరు కాలువలో గుర్తుతెలియని వ్యక్తి మృత దేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏలేశ్వరం ఎస్ఐ జి.సతీష్ తెలిపిన వివరాలు ఇవి.. సుమారు 30-35 సంవత్సరాలు గలిగిన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించామన్నారు. వ్యక్తి మృతదేహంపై నలుపు రంగు షార్ట్ ఉన్నాయన్నారు. గడ్డంతో మెడలో అల్యూమినియం చైన్, చేతికి JOHNEENA పేరుతో నలుపు రంగు రిబ్బన్ ఉన్నాయన్నారు. ఆచూకీ తెలిసినవారు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ 9440904835, 08868 224033 నెంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు.

ప్రచార వాహనం సీజ్

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణ పరిసర ప్రాంతంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రచారం చేస్తున్న వైసిపి ఎంపి అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ప్రచార వాహనాన్ని ఎన్నికల అధికారులు గుర్తించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కోడ్ ఉల్లంఘించి ప్రచారం చేస్తున్న వాహనాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి ప్రచారం చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి డ్రయివర్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై దాడి ఘటనలో కేసు నమోదు

ప్రజాశక్తి -పిఠాపురం

పట్టణంలో శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వద్ద శుక్రవారం ఇద్దరు ఆటో డ్రయివర్లు కిరణ్ అనే వ్యక్తి పై దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిరణ్ కి సొంతంగా ఆటో ఉంది. డ్రయివర్‌ను పెట్టుకుని నడుపుతున్నాడు. ఉదయం అతడి ఇంట్లో నివాసం ఉంటున్న కొందరిని శ్రీపాద శ్రీ వల్లభ సంస్థానానికి తీసుకువెళ్లారు. దాంతో ఆటో యూనియన్ నాయకులు ఆలయం వద్ద ఉన్న ఆటోలపైనే వెళ్లాలని గొడవపెట్టారు. ఈ నేపథ్యంలో పెద్దమనుషులు కలగజేసుకోవడంతో గొడవ సద్దుమణిగింది. మధ్యాహ్న రెండు గంటల ప్రాంతంలో కిరణ్ ఆలయం వద్ద ద్విచక్ర వాహనంపై ఉండగా ఆటో డ్రయివర్లు డి.గంగరాజు, కె.అప్పారావు దాడి పాల్పడ్డారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిసి కెమెరాలను పరిశీలించిన పోలీసులు దాడి జరిగినట్లు గుర్తించి ఇద్దరు డ్రయివర్లపై కేసు నమోదు చేశారు.

ఎన్నికల నిర్వహణలో సిబ్బంది పాత్ర కీలకం

ప్రజాశక్తి-కాకినాడ

రానున్న సాధారణ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని కాకినాడ సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు పేర్కొన్నారు. స్థానిక పిఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో ఎన్నికల విధులపై ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శుక్రవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు మాట్లాడుతూ తొలి విడత శుక్ర, శనివారాల్లో రెండు రోజుల పాటు పిఒ, ఎపిఒ లకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. విధి నిర్వహణలో ఉండే పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, చట్టపరమైన, సాంకేతిక పరమైన అంశాలు, ఇవిఎం, వివి ప్యాట్ల నిర్వహణ పై సమగ్ర శిక్షణ ఇచ్చి రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేయడమే శిక్షణ ప్రధాన ఉద్దేశమన్నారు. రెండో విడత ఈనెల 15,16వ తేదీలలో ఓపిఒ లకు కూడా శిక్షణ ఉంటుందన్నారు. ఆయా తేదీలలో ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు సుమారు 3300 మందికి ఎన్నికల సిబ్బందికి ఈ శిక్షణ ఉంటుందన్నారు. సమావేశంలో ఎన్నికల అధికారులు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, తహసీల్దార్ చల్లన్న దొర, ఇతర అధికారులు శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సుమారు 30 మంది ట్రైనర్లు వీరికి శిక్షణ ఇచ్చారు.

ఆకట్టుకున్న 'సన్ రైజ్' సైన్స్ ఫెయిర్

ప్రజాశక్తి-కాకినాడరూరల్

కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో గల సన్ రైజ్ స్కూల్ నందు సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ శుక్రవారం నిర్వహించారు. ఎల్‌కెజి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులంతా ఎంతో ప్రతిభను కనబరిచే విధంగా సైన్స్ ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విక్టరీ స్కూల్స్ కరస్పాండెంట్ దేవబాబు విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను సందర్శించి అభినందించారు. ముఖ్యఅతిథి దేవబాబు మాట్లాడుతూ పాఠశాలల్లో నిర్వహించే సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ల వల్ల విద్యార్థులకు విద్యార్థి దశ నుండే పరిశోధనాత్మకత అలవడుతుందన్నారు. సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన సన్ రైజ్ స్కూల్ యాజమాన్యం



ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులతో కరస్పాండెంట్ దేవబాబు

ఎ.రూస్వీరాణి ని, సహకరించిన సైన్స్ ఉపాధ్యాయురాలు వి.ఉమామహేశ్వరి, మరియు ఇతర ఉపాధ్యాయ బందాన్ని కూడా అభినందించారు.

పెత్తందార్ల రాజకీయాలకు జగన్మోహన్‌రెడ్డి చెక్

ప్రజాశక్తి - కడియం

గ్రామాల్లో ఇద్దరు ముగ్గురు పెత్తందార్లతో నడిపే రాజకీయాలకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చెక్ పెట్టారని, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దిశగా చర్యలు తీసుకున్నారని వైసిపి మండల అధ్యక్షుడు, జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్‌చంద్రస్టాలిన్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పాత్రికేయులతో మాట్లాడారు. కొద్ది రోజుల క్రితం రాజమహేంద్రవరం రూరల్ వైసిపి అభ్యర్థి చెల్లుబోయిన వేణు స్వచ్ఛత మన భాధ్యత కార్యక్రమం చేపట్టి పారిశుధ్య సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారన్నారు. రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి 'చెత్త మంత్రి' అని హేళనగా విమర్శించిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. ఐదేళ్లుగా ఎంఎల్ఏగా ఉన్నా ఏనాడు పారిశుధ్య సమస్యలను పట్టించుకోకుండా అవహేళనగా మాట్లాడిన ఎంఎల్ఎ గోరంట్ల అదే స్వచ్ఛత కార్యక్రమంలో చీపురు పట్టడం అంటే ఎన్నికల స్టంటేనని అన్నారు. ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల వారిని ఎంఎల్ఎ ఆదుకున్న దాఖలాలు ఎక్కడా లేవన్నారు. పెత్తందార్ల కష్టసుఖాల్లో మాత్రమే గోరంట్ల పాలుపంచుకుంటారని విమర్శించారు. నాయకుడు ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే ప్రజలు విశ్వశిస్తారని పేర్కొన్నారు.

బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి - తాళ్లపూడి

కౌమార దశలో ఉన్న ఆడపిల్లలు నడవడికతో పాటు ఆహార అలవాట్లలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భాగ్యకుమారి సూచించారు. ఐసిడిఎస్ సిడిపిఒ ఆదేశాల మేరకు తాళ్లపూడిలోని శ్రీ పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు గుడ్‌టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి హెల్త్ ఎడ్యుకేటర్ భాగ్యలక్ష్మి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, అంగనవాడి టీచర్ పాల్గొన్నారు.

ధాన్యం సొమ్ము వెంటనే చెల్లించాలి

ప్రజాశక్తి - చాగల్లు

రైతు భరోసా కేంద్రాల ద్వారా తోలిన ధాన్యానికి సొమ్ము వెంటనే జమ చేయాలని తూర్పుగోదావరి జిల్లా రైతు సంఘం కన్వీనర్ గారపాటి వెంకటసుబ్బారావు కోరారు. ధాన్యాకు సంబంధించి పదిరోజులుగా ధాన్యాన్ని ఆర్‌బికెలకు తరలించారన్నారు. కాని నేటికీ డబ్బులు ఇవ్వలేదన్నారు. హమాలీ, రవాణా ఛార్జీలను వెంటనే జమ చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రైతులు అప్పులు చేసి వ్యవసాయ పెట్టుబడి పెట్టారన్నారు. ట్రాక్టరు, ఎరువులు, పురుగు మందు షాపుల వారికి, వ్యవసాయ కార్మికులకు రైతులు డబ్బులు చెల్లించాల్సి ఉందన్నారు కావున ధాన్యానికి వెంటనే సొమ్ములు జమ చేయాలని కోరారు.

గోకవరం మురళీనగర్‌లో వైసిపి నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం మురళీనగర్‌లో వైసిపి నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ పథకాలు మళ్లీ అమలు కావాలంటే సిఎం జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఎంఎల్ఎ అభ్యర్థి తోట నరసింహంను, ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బోటు క్లబ్ వాకర్స్ ఆధ్వర్యంలో అవగాహన

ప్రజాశక్తి-కాకినాడరూరల్

సర్పవరం జంక్షన్ లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో 18 ఏళ్ల లోపు గల బాల బాలికలను బాలలుగా గుర్తించాలని సురక్షితంగా జీవించే ప్రాథమిక హక్కు వారికి లభించాలంటే పెద్దలే బాధ్యత వహించాలని అన్నారు. వారికి ఏ వేధింపులు లేకుండా చూడాలన్నారు. బాలలకు కూడా అనేక హక్కులు ఉన్నా తమ అవసరాలు తీర్చమని డిమాండ్ చేయలేరని వాళ్లు సుఖంగా ఉండేటట్లు చూడటం పెద్దల కర్తవ్యం అని అన్నారు. కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, రేలంగి బాపిరాజు తెలిపారు.

'నాయుడుకు మరో అవకాశం ఇవ్వాలి'

ప్రజాశక్తి - నిడదవోలు

ఎంఎల్ఎగా ఐదేళ్లలో నిడదవోలు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఎంఎల్ఎ జి.శ్రీనివాసనాయుడుకు మరో సారి ఎంఎల్ఎగా అవకాశం ఇవ్వాలని ఆయన కుమారుడు జి.వరుణ్ సాయి కోరారు. తండ్రికి మద్దతుగా వరుణ్ సాయి శుక్రవారం నిడదవోలు పట్టణంలోని 4వ వార్డు యాదవుల వీధిలో గడపగ డపకు మన ప్రభుత్వం పేరుతో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏగా మరోసారి తన తండ్రికి అవకాశం కల్పిస్తే నిడదవోలుని మోడల్ నిడదవోలుగా తీర్చిదిద్దుతారన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, యలగాడ బాలరాజు, అహ్మద్ తునిషా బేగం, దాకే అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ ఇంజనీర్ విశ్వేశ్వరయ్య

ప్రజాశక్తి - తాళ్లపూడి

దేశం గర్వించదగ్గ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని, ఆయన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ప్రపంచం గర్వించదగ్గ ఇంజనీర్లుగా తయారు కావాలని రాగోలపల్లి ఎంపిపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు అన్నారు. మోక్షగుండం వర్ధంతి సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవరణలో విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికల సత్తా

ప్రజాశక్తి-యంత్రాంగం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికల సత్తా చాటారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో బాలికలు అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

ముమ్మిడివరం ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటారని ముమ్మిడివరం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని తెలిపారు. ఠానేలంక పంచాయతీ పరిధిలోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించి ప్రతిభ చాటారన్నారు మొదటి సంవత్సరం ఫలితాల్లో 74 శాతం,రెండో సంవత్సరం ఫలితాల్లో 76.56 శాతం సాధించారని, మొదటి సంవత్సరం ఎంపిసి విద్యార్దిని సిహెచ్ మౌనిక 448 మార్కులు సాధించగా, బైపిసి విద్యార్థిని పి శ్రావణి జ్యోతి 389 మార్కులు, రెండో సంవత్సరానికి చెందిన ఎంపిసి విద్యార్థినిలు ఎన్.మాధవి, కె. కపా జాస్మిన్ 855 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసిలో పి.శ్రావణి సుధా 873 మార్కులు సాధించింది..ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సిబ్బంది, పేరెంట్స్ అభినందించారు. అలాగే డాక్టర్ మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన సీనియర్ ఇంటర్ పరీక్షలకు 79 మంది హాజరు కాగా వీరిలో 37 మంది ఉత్తీర్ణులయ్యారనినిలిచారన్నారు. ఎంపిసి విద్యార్థి గుత్తుల యోగేంద్ర 885 మార్కులు, బైపిసి లో సిహెచ్ గీతిక 839 మార్కులు, సిఇసిలో ఐ.అరుణ 883, హెచ్ఇసిలో ఎ.సుప్రియ 788 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఎస్.మంగా రామ్ తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యాధర్

ఆలమూరు ఇంటర్ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన యుటిఎఫ్ మండల అధ్యక్షులు, స్థానిక ఉపాధ్యాయుడు అద్దరి శ్రీనివాసరావు తనయుడు విద్యాధర్ ఎంపిసిలో 985 మార్కులు సాధించాడు గతంలో ఈ విద్యార్థి జాతీయ స్థాయి జెఇఇ మెయిన్స్ నందు 99.106శాతం అత్యుత్తమ ప్రతిభను కనబరిచాడు. విద్యాధర్ సాధిస్తున్న విజయాలకు తల్లిదండ్రులు శ్రీనివాసు, జ్యోతి దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇంటర్లో సత్తా చాటిన విద్యాధర్ ను పలువురు ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు అభినందనలు తెలియజేశారు.

సిద్దార్థ విజయ దుందిభి

కొత్తపేట కొత్తపేట సిద్దార్థ జూనియర్ కళాశాల 2024 ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ లో తమ విద్యార్థులు విజయ దుందిభి మ్రోగించినట్లు కళాశాల ప్రిన్సినల్ కట్టా నాగమోహన్ తెలిపారు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపిసి గ్రూపులో ఎ.అసూజ 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించినట్లు మరో ఎంపీసీ విద్యార్థిని వి జోష్ణవి 470 మార్కులు గాను 462 మార్కులు సాధించినట్లు తెలిపారు ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎంపిసి గ్రూపులో తమ విద్యార్థులు సిహెచ్ ప్రజ్ఞ 1000 మార్కులు గాను980 మార్కులు సాధించినట్లు అలాగే కెవిడి.లావణ్య 1000 గాను 977 మార్కులు సాధించారన్నారు అలాగే బైపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను ఎన్ వి అక్షయ సావిత్రి 960జ్ మార్కులు సాధించారు కే దివ్య లక్ష్మి 954 మార్కులు సాధించారు

జూనియర్ ఇంటర్‌లో ఎడ్యుకేర్ ప్రభంజనం

మామిడికుదురు నగరం, తాటిపాక ఎడ్యుకేర్ జూనియర్ ఇంటర్ లో సుందర రమ్య విజయ శ్రీ జూనియర్ బై పి సి విభాగంలో 434మార్కులు సాధించి కోనసీమ జిల్లా సాయిలో ప్రధమ సానం లో నిలిచింది. జూనియర్ ఎంపిసి విభాగంలో సిహెచ్.లక్ష్మీ రమ్య శ్రీ 461, జి లశ్వర్య 460, జశ్వంత్ సూర్య శ్రీనివాస్ 460మార్కులు, ఎస్ గీతా సాయి ప్రవల్లిక 460, కంబాల అంజు ప్రణవి 463, జితేంద్ర నాగ సాయి 462మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచారని కరస్పాండ్ కె.మురార్జీ తెలిపారు విజేతలను అభినందించారు.

సాయి దీప్తి విజయ కేతనం

మామిడికుదురు ఇంటర్ ఫలితాలలో నగరం సాయి దీప్తివిద్యార్థులు జూనియర్ విభాగంలో నల్లా హారిక ఎం పి సి లో 470కి 461మార్కులు సాధించి మండల ప్రధమ సానంలో నిలిచింది కాడి నాగ దుర్గ 457మార్కులు సాధించి ద్వితీయ సానం లో నిలిచిందని డి వి వి సత్యనారాయణ తెలిపారు సీనియర్ ఇంటర్ ఎం పి సి విభాగంలో చిట్టినీడి మినా 976మార్కులు సాధించారు విజేతలను పిన్సిపాల్, మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

'మోడరన్'లో అత్యుత్తమ ఫలితాలు

రామచంద్రపురం శుక్రవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడరన్ జి ఆర్ సి జూనియర్ కాలేజీ అన్ని గ్రూప్‌ల్లో ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ నందు అత్యుత్తమ మార్కులు సాధించి పట్టణంలో అగ్రగామిగా నిలిచారని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపిసి నందు జివ్ణి.సాయి దుర్గ 464, ఎస్. కీర్తన 463, పి.తరుణ్ కుమార్ 462,పి. తనూజ 462, కె.కీర్తిక 462,డి. అంజి 461, బి. జస్వంత్ 461, టి. సోఫియా 460 మార్కులు సాధించారని, అదేవిధంగా బైపీసీలో పి.లక్ష్మి సత్య శ్రావ్య -422, షేక్ అశ్వక్ 418, పి. భవాని -418, బి.చాందిని -416 మార్కులు, సిఈసి విభాగంలో కెవిఎస్ రమ్య దుర్గ 485, మార్కులు, ఎంఈసి లో జి.చంద్రిక 480మార్కులు, సెకండ్ ఇయర్ ఎంపీసీ గ్రూప్ నందు ఐ. లాస్య -988, కె. సుహార్షిత్ -987, కె. గురుదత్త -984, ఎన్. సంతోష్ -981, పి మేఘన -981, సయ్యద్ హసీనా భాను -981, ఎల్. నిఖిత దేవి -980 మార్కులు, సీనియర్ బైపీసీ నందు ఓ. సత్యవతి -985,ఎ. ప్రవీణ -971, పి. వినయశ్రీ 968, కెఎల్.శరణ్య 966, పి. అక్షర 966 మార్కులు సాధించారు. సీనియర్ సీఈసీ నందు ఐ.హర్షిత 954 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన మోడరన్ విద్యార్థులను ఆర్‌డిఓ ఎస్.సుధాసాగర్ ప్రత్యేకంగా అభినందించారు. పిన్సిపల్ సి.హెచ్.రాజేష్ , వైస్ ప్రిన్సిపల్ పి. ఎస్. ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్,ఇంటర్ స్టాఫ్ అభినందనలు తెలిపారు



ఇంటర్ విద్యార్థులతో మోడరన్ అధినేత లయన్ జీవి రావు

ఎంపిఎస్ ప్రభంజనం

మండపేట స్థానిక మండపేట పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ఇంటర్ లో ప్రభంజనం సష్టించారు. ఎంపిసి గ్రూపులో విద్యార్దులు సిహెచ్ సాత్విక, కె. సాయి కుమార్ లు 464 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు, ఎం.సత్య ప్రసన్న, కె. సాయి వినయ్ మౌళి, సిహెచ్ ఉమా సుప్రజ 463 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు, పి.నాగ సాహితి 462 మార్కులతో స్టేట్ 6వ ర్యాంకు, ద్వితీయ సంవత్సర ఎంపీసీ గ్రూపు ఫలితాలలో టి.అమత సాయిశ్రీ చంద్రిక, పి. విష్ణువర్ధన్ 985, ఎ.మోహన్ చంద్ర 984, షేక్ రుబీనా 982 మార్కులతో కాలేజ్ టాపర్లుగా నిలిచారు. కాలేజ్ కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు విద్యార్థులను అభినందించారు.

ఇంటర్ లో వైష్ణవి విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

స్థానిక ఆలమూరు రోడ్డులోని వైష్ణవి ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్, లయన్ కోనే వీర్రాజు తెలిపారు. రెండవ సంవత్సరం డైరీ సైన్సు విద్యార్థిని రెడ్డి లక్ష్మీ లావణ్య 964 మార్కులతో మొదటి ర్యాంకు సాధించగా, రెండవ సంవత్సరం ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సులో బంగారు అరుణ 925 మార్కులతో రెండవ ర్యాంకు, సిపిఎం కోర్సులో కుంజం అంజలి 904 మార్కులతో తతీయ ర్యాంకు సాధించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు డైరీ సైన్సు కోర్సులో పల్లాల శ్రీదేవి 474, సిపి అండ్ ఎం కోర్సులో పీతల దీప్తి 456, ఎం ఎల్ టి కోర్సులో ఇంజేటి మౌనిక 451 మార్కులతో మండలం, టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించారు.

అంగర శ్రీ సిద్ధార్థ విద్యార్థుల ప్రతిభ

కపిలేశ్వరపురం రూరల్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో కపిలేశ్వరపురం మండల పరిధి అంగర శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ సాధించారు.

శివల గ్రామంలో సూర్య ప్రకాష్ పర్యటన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం శివల గ్రామం లో శుక్రవారం వైసిపి అభ్యర్థి పిల్లి సూర్య ప్రకాష్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు ఎస్‌సి నాయకులు వైసిపిలో చేరారు వారికి సూర్య ప్రకాష్ పార్టీ కండువా కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో జగనన్న పాలన కోసం మరొకసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో అడవి కుమార్, శివల గ్రామ పెద్దలు, మోర్తా శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

'సూపర్ 6' పథకాలపై సుభాష్ ప్రచారం

ప్రజాశక్తి- రామచంద్రపురం

నియోజకవర్గం లోని నరసరావుపేట, అంబిక పల్లి అగ్రహారం గ్రామాల్లో శుక్రవారం సూపర్ 6 పథకాలపై ప్రచారం నిర్వహించారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ గ్రామంలో పర్యటించి సూపర్ సిక్స్ పథకాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం కరపత్రాలు గ్రామస్తులకు అందజేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అడబాల బాబ్జీకి సతీవియోగం

ప్రజాశక్తి,-మండపేట

మండపేట మాజీ ఎంపిపి, వైసిపి నాయకుడు అడబాల బాబ్జీకి సతీవియోగం కలిగింది. ఆయన భార్య రామలక్ష్మి (45) గురువారం రాత్రి మృతి చెందారు. ఇటీవల ఆమె అనారోగ్యం బారిన పడటంతో విజయవాడలోని ఒక ప్రయివేటులో చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో ఆమె పరిస్థితి విషమించి గురువారం రాత్రి మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు భర్త బాబ్జి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బాబ్జి సతీమణి మృతి పట్ల ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సుభాషిణికి అభినందనలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా అధిష్టానం అయితా బత్తుల సుభాషిణి ఎంపికచేసింది. శుక్రవారం ఈ సందర్భంగా ఆమె పార్టీ ప్రముఖులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో మండలా ధ్యక్షులు పట్టణ అధ్యక్షులు వివిధ విభాగాల రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కార్యకర్తలు సుభాషిణికి అభినందనలు తెలియ జేశారు.

బొబ్బర్లంక వద్ద వాహన తనిఖీలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

సార్వత్రిక ఎన్నికల పురస్కరించుకొని మండలంలోని బొబ్బర్లంక వద్ద ఏర్పాటుచేసిన జిల్లా సరిహద్దు చెక్‌పోస్టను తహశీల్దార్ ఎం.వెంకటరామయ్య శుక్రవారం సందర్శించి ఎస్ఎఫ్ టి టీం మరియు స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తో కలసి తనిఖీలు నిర్వహించారు. ఆర్ఐ భవాని స్థానిక విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

జోగేశ్వరరావు విజయానికి కృషి చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురంలోని కిమ్స్ లో టిడిపి అధినేత చంద్రబాబు వద్దకు జనసేన మండపేట నియోజవర్గ ఇన్‌ఛార్జ్ వేగుళ్ళ లీలా కష్ణ, మండపేట టిడిపి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు లు శుక్రవారం వెళ్లారు. అక్కడ వారిద్దరితో చంద్రబాబు భేటీ అయ్యారు.అనంతరం మండపేట నుండి నాలుగోసారి మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అసెంబ్లీకి పోటీ చేస్తున్నారని చంద్రబాబు స్పష్టం చేశారు. జోగేశ్వరరావు గెలుపునకు కృషిచేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

ప్రజాశక్తి-కాట్రేనికోన

నేడు శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్ శుక్రవారం తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు కాట్రేనికోన మండల పరిధిలో 11 కెవి పల్లంకూరు ఫీడర్, 11 కెవి ఆర్‌డబ్ల్యూఎస్ ఫీడర్లలో ఓవర్ లోడ్ కారణంగా వర్క్ చేస్తారన్నారు. చెట్లు తొలగింపు పనులు చేపడతారన్నారు. మండల పరిధిలో దొంతుకూరు, పండి, పల్లం, నీలరేవు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారన్నారు. .



సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్

ప్రజాశక్తి -అమలాపురం

కొత్తపేట సబ్ డివిజన్ ఐనవిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐనవిల్లి లంక వీరవెల్లిపాలెం గ్రామాలలో మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు మరియు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎన్నికల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకొనుటకు ప్రజలకు భరోసా కల్పించినారు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. రామచంద్రాపురం సబ్ డివిజన్ లో ద్రాక్షారామ పోలీసు స్టేషన్ పరిధిలో జగన్నాయకపాలెం మరియు వేలంపాలెం గ్రామాలలో మరియు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు మరియు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

పంటకోత ప్రయోగం విజయవంతం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామము లో మండల వ్యవసాయ అధికారి కె.ధర్మ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు ఈ పంట కోత ప్రయోగానికి సూపర్వైజర్‌గా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగం నిర్వహించగా 20.06 కేజీల దిగుబడి వచ్చిందని అన్నారు. అనగా ఒక ఎకరాకు 43 బస్తాలు అంచనా వేశామన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సచాలకులు ఎంఎ షంసీ, డివైఎస్ఓ ప్రభుదాసు,గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

పశుసంవర్ధకశాఖ సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పశుసంవర్ధకశాఖ జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధికారి కె. వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన శాఖ ప్రగతిని సమీక్షించారు. అనంతరం ఈ ఏడాది జరగనున్న పురోగతిపై చర్చించి తగు నిర్ణయాలు తీసుకున్నారు. ఎల్‌డిఎఇఓ డాక్టర్ అంబేద్కర్, అమలాపురం ఇంచార్జ్ డిడి కె.విజయారెడ్డి, రామచంద్రపురం, రాయవరం, ఆలమూరు డాక్టర్లు, ఎడిలు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో బాలికల సత్తా



కెఎస్ఎన్ విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇంటర్మీడియట్ ఫలితాల్లో బాలికల సత్తా చాటారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో బాలికలు అధిక శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థును పలువురు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జయ కేతనం

కాకినాడ : ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులై జయకేతనాన్ని ఎగరవేసినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో జె.యోగిత, ఎం.సవిత, బి.అంజలి, ఎంవి.సుజిత సాయిశ్రీ, ఎం.బిందు మాధవి, ఎంఇఎస్.అనిరుథ్ 465 మార్కులు సాధించారన్నారు. అలాగే 464 మార్కులను 20 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. బైపిసి విభాగంలో ఎస్పిబి వెంకట లలిత 440 మార్కులకు 435 మార్కులు సాధించారన్నారు. 432 మార్కులను ముగ్గరు విద్యార్థులు సాధించారన్నారు. విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థలు తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల విశేష ఫలితాలను సాధించడంలో కషిచేసిన ఆదిత్య కార్యదర్శి ఎన్కె.దీపక్ రెడ్డి, వైస్ ఛైర్మన్ ఎన్.సతీష్ రెడ్డి, జూనియర్ కాలేజ్ కోఆర్డినేటర్ కె.లక్ష్మీ కుమార్, డైరెక్టర్లు ఎస్వి. రాఘవరెడ్డి, ఎస్పి గంగిరెడ్డి, ఐఐటి ప్రిన్సిపల్ జె.మోయినా ఇతర అధ్యాపకులను శేషారెడ్డి అభినందించారు.

జూనియర్ ఇంటర్లో జిల్లా ఫస్ట్ సాధించిన 'ఆగస్త్య' విద్యార్థిని



కె.ఛాయ ఛరిష్మా

కాకినాడ : ఇంటర్ ఫలితాల్లో కాకినాడ శ్రీ ఆగస్త్య జూనియర్ కాలేజీ విద్యార్థిని కె.ఛాయ చరిష్మా జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిందని శ్రీ అగస్త్య విద్యాసంస్థల కార్యదర్శి దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. అలాగే తాము ప్రభుత్వ గుర్తింపు పొందిన మొదటి ఏడాదిలోనే జిల్లాలో మొదటి స్థానం సాధించడం ఎంతో ఆనందమని చెప్పారు. జూనియర్ ఇంటర్లో ఎంపిసి విభాగంలో 470 మార్కులు ఛాయా చరిష్మ సాధించిందని దీనికి కారణమైన అధ్యాపకులను, సిబ్బందిని నాగేశ్వరరావు అభినందించారు.

ఎ.మల్లవరం గురుకులజూనియర్ కళాశాల్లో

రౌతులపూడి : ఎ.మల్లవరం గురుకుల జూనియర్ కళాశాలలో లో ప్రథమ సంవత్సరం 70 మందికి 34 మంది ఉత్తీర్ణత సాధించారు ఇంటర్ రెండవ సంవత్సరం 58 మందికి 40 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విజేత జూనియర్ కళాశాల కు సంబంధించి ఇంటర్ ప్రథమ సంవత్సరం 143 విద్యార్థులకు 89 మంది, ఉత్తీర్ణత సాధించారు ఇంటర్ రెండవ సంవత్సరం 102 మంది విద్యార్థులకు గాను 81 మంది ఉత్తీర్ణత సాధించారు.

హనుమంతరాయ హవా

పిఠాపురం : ఇంటర్ ఫలితాల్లో పట్నంలోని స్థానిక హనుమంతరాయ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేసినట్లు కళాశాల ప్రిన్సినల్ దాసం గంగా మహేష్, అకాడమిక్ డైరెక్టర్ అల్లాడ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, సిఇసి విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు పట్టణ ప్రథమ స్థానాలు సాధించారన్నారు. విజేతలను అభినందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

పిఠాపురం: ఇంటర్ పరీక్షల్లో ఆర్ఆర్బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం సెరికల్చర్ లో కె లక్ష్మీ సుధ శ్రీ 500కి 491 మార్కులు సాధించిందన్నారు. ద్వితీయ సంవత్సరం సిఇసి విభాగంలో జి.సత్య సౌజన్య 955 మార్కులు సాధించిందన్నారు. ప్రథమ సంవత్సవరం ఎంపిసి లో తోట లక్ష్మి 389 మార్కులు, ద్వితీయ బైపిసిలో ఎల్.రాజీ 916 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీస్ డివి. కాశీ విశ్వనాథం, ఆఫీస్ ఇన్ఛార్జి పి.సురేష్, లెక్చరర్ ఎస్ సుందరయ్య అభినందించారు.

శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయభేరి

కోటనందూరు : ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరం నందు టి. వెన్నెల 982, డిడి.సాయి శ్రీనివాస్ 980 మార్కులతో అగ్ర స్థానంలో నిలవగా, బైపిసి ద్వితీయ సంవత్సరం నందు కె.లాస్య నందిని 979 మార్కులతో అగ్రస్థానం లో నిలిచారు. ఎంపిసి ప్రథమ సంవత్సరం నందు డివిఎల్.సాయి నిహారిక 464, ఎస్. మేఘన 463 మార్కులతో అగ్ర స్థానంలో నిలవగా, బైపిసి ప్రథమ సంవత్సరం నందు జి.వర్షిణి 428 మార్కులతో అగ్రస్థానం లో నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సి. హెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. విజేతలను విద్యా సంస్థల అధినేత సిహెచ్వికె.నరసింహారావు, ఉపాధ్యాయులు, విదార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.



ప్రగతి విజేతలను అభినందిస్తున్న

కెఎస్ఎన్, ప్రగతి విద్యార్థుల ప్రతిభ

సామర్లకోట : ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సామర్లకోట కెఎస్ఎన్, ప్రగతి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. వీరిని కళాశాలల యాజమాన్యాలు అభినందించాయి కెఎస్ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రాధాకష్ణ మాట్లాడుతూ సీనియర్ ఇంటర్లో పి.తులసి 986, ఎస్ విశిష్ట 982, ఎస్.దివ్య, జి తనుశ్రీ, ఆర్.బాల గనిలక్ష్మి, బి.అరుణ్ కుమార్లు 980 చొప్పున సాధించినట్టు చెప్పారు. అలాగే జూనియర్ ఇంటర్లో ఎస్ సౌమ్య సుశీల, జి.రాజా త్రిలోకేష్ లు 463 మార్కులు, డి.లక్ష్మి సౌమ్య 462, పి.జయశ్రీ 461 మార్కులు సాధించినట్టు చెప్పారు. విద్యార్థులను కళాశాల డైరెక్టర్ శ్రీను, ఎవో వెంకటేశ్వర రావు అభినందించారు. ప్రగతి కళాశాల్లో జూనియర్ ఇంటర్ లో ఎన్ సాయి రత్నం (బైపిసి)434, ఎం.సూర్య వర్షిణి (ఎంపిసి) 463లతో పాటు ఇద్దరు విద్యార్డులు 462, మరో ఆరుగురు విద్యార్డులు 461 మార్కులు సాధించినట్టు కళాశాలల చైర్మన్ నూతలపాటి పూర్ణ చంద్రరావు తెలిపారు. విద్యార్థులను కళాశాల ఎజిఎం ఎస్.అనిల్బాబు, ఎఒ సిహెచ్ఆర్. సత్యనారాయణ, ప్రిన్సిపల్ జి.నాగబాబు అభినదించారు. ఈ సందర్భంగా కళాశాల సి హెచ్ ఆర్ సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపిసి విభాగంలో 462, 462 ,461, 461, 461 ,461, 451 మార్కులు సాధించి రికార్డు సృష్టించారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 51 శాతం ఉత్తీర్ణత



కేత వేణు

కాజులూరు ఇంటర్ ఫలితాల్లో కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ ఎస్ఎస్.శ్రీనివాస్ తెలిపారు. ద్వితీయ సంవత్సరానికి సంబం ధించి 117 మంది విద్యార్థులు హాజరుకాగా 59 మంది ఉత్తీర్ణత సాధించా రన్నారు.కాకినాడ జిల్లా పరిధిలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థుల్లో తమ కళాశాలకు చెందిన కేత వేణు విద్యార్థిని 974 మార్కులు సాధించిందన్నారు.

ఇంటర్లో శ్రీనిధి విజయకేతనం

శంఖవరం : ఇంటర్ ఫలితాల్లో కత్తిపూడి శ్రీనిధి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో జి.సుధ 954 మార్కులతో కళాశాలలో ప్రథమ, బి.లవరాజు 940 ద్వితీయ స్థానం, సీనియర్ సిఇసిలో ఎస్.రాజేష్ 947 మార్కులతో ప్రథమ, సీనియర్ బైపిసిలో ఎన్.దీపికాశ్రీవల్లి 938 మార్కులతో మొదటి, బి.శ్రీవల్లి 921 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో వై.ఆమని 455 మార్కులతో మొదటి, వై.అనిత 451 మార్కులతో ద్వితీయ స్థానం, బైపిసిలో ఎం.లక్ష్మి 426 మార్కులతో మొదటి, ఎం.మాధవి 424 ద్వితీయ స్థానం నిలిచారు. సిఇసిలో వై.వెంకటలక్ష్మి 452 మార్కులతో 500 మొదటి స్థానంలో ఎన్ దుర్గా భవానీ 413 ద్వితీయ స్థానం లో మంచి ప్రతిభా కనబరిచారు అని కళాశాల కరస్పాండెంట్ దాసం గంగా మహేష్, ప్రిన్సిపల్ నాయుడు రవి మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.



జి.సుధ,ఎంపిసి,954



ఎన్.దీపిక,బైపిసి, 938



ఎస్.రాజేష్,సిఇసి,947



వై.ఆమని,ఎంపిసి,455



ఎమ్.లక్ష్మి, బైపిసి, 426



వై.వెంకటలక్ష్మి,సిఇసి,452

పొన్నాడకు మద్దతుగా మత్స్యకారుల ర్యాలీ

ప్రజాశక్తి-తాళ్లరేవు

వైసిపి అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్ కు మద్దతుగా గాడిమొగ పంచాయతీ పరిధిలో మత్స్యకారులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెదగాడి మొగ, గోపాలపురం, బాబా నగర్, పెదవలసల, లక్ష్మీ పతిపురం, చిన వలసల, తిమ్మరాజపురం గ్రామాల్లో పొన్నాడ వెంకట సతీష్ కుమార్ కు మద్దత్తుగా బైక్ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ లో నాయకులు మరియు గ్రామ పెద్దలు కార్యకర్తలు తరలివచ్చి జై పొన్నాడ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ

ప్రజాశక్తి-కాకినాడ

సాధారణ ఎన్నికలు నిర్వహణలో భాగంగా ఇవిఎంల తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియను శుక్రవారం కలెక్టరేట్ ఎన్ఐసి సెంటర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి తొలి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను ముందుగా కలెక్టర్ జె.నివాస్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అనంతరం ర్యాండ మైజేషన్ లో ఆయా నియోజకవర్గాలకు అలాట్ అయిన ఇవిఎంలు, వివి ప్యాడ్ లను జిల్లా కలెక్టర్ ఆయా నియోజకవర్గాలకు పంపిణీ చేశారు. కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో తొలి ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు రాంబాల వెంకటేశ్వరరావు (బిజెపి), రావూరి వెంకటేశ్వరరావు (వైసిపి), బి.గదుల సాయి బాబా(టిడిపి), బండారు జయప్రకాష్ (ఐఎన్సీ) బి.సుబ్బారాపు అప్పారావు(బిఎస్పీ), అధికారులు పాల్గొన్నారు.

వంగా గీత ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొండవరం గ్రామంలో కాకినాడ ఎంపీ, వైసిపి పిఠాపురం నియోజకవర్గ అభ్యర్థి వంగా గీతా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గతంలో ఎంఎల్ఎగా నియోజకవర్గంలో పనిచేసిన అనుభవం నాకు ఉందని మళ్లీ నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గ అభివద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రత్యర్థులు ఎంతమంది వచ్చినా పిఠాపురం లో వైసిపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు ఆమె వెంట ప్రస్తుతం ఎంఎల్ఎ పెండం దొరబాబు పాల్గొన్నారు.

దవులూరి సతీమణి ఎన్నికల ప్రచారం.

పెద్దాపురం స్థానిక బంగారమ్మ గుడి వీధిలో శుక్రవారం వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం కొనసాగిందన్నారు. మరోసారి ఓట్లు వేసి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ గోకేడ అప్పారావు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

12వ డివిజన్లో కొండబాబు ప్రచారం

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక 12 వ డివిజన్ పర్లోవపేట నందు కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు శుక్రవారం ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహించారు. కొండబాబు మాట్లాడుతూ వైసిపి అరాచక పాలన నుంచి కాకినాడ నగరానికి విముక్తి కలగాలంటే రాబోయే ఎన్నికల్లో కాకినాడ నగర ప్రజలు తమ పవిత్రమైన ఓటును సైకిల్ , గ్లాస్ గుర్తులపై వేసి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, డివిజన్ నాయకులు తుమ్మల సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారంలో చిన్నరాజప్ప

ప్రజాశక్తి -సామర్లకోట

జి.మేడపాడు, బోయినపూడి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప శుక్రవారం నిర్వహించారు. కాకినాడ పార్లమెంటరీ టిడిపి తెలుగు రైతు అధ్యక్షులు శ్రీ పాలకుర్తి శ్రీనివాసాచార్యుల చౌదరి, ఎంఎల్ఎ తనయుడు నిమ్మకాయల రంగనాగ్, మండల పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-కరప

వలసపాకల గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్లకు మద్దతుగా నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి తమ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి మాజీ ఎంఎల్ఎ వెళ్లి కరపత్రాలు పంచుతూ బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గాజు గ్లాస్ గుర్తుకి ఓటు వెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పంతం సందీప్, మాజీ సర్పంచ్ వాసంశెట్టి వెంకటరమణ, చాట్రా ఇమనీయిలు తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో 'దాట్ల '

ప్రజాశక్తి- తాళ్లరేవు

పి. మల్లవరం, పోలేకుర్రు పంచాయతీల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఉమ్మడి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దూళిపూడి వెంకటరమణ, పితాని విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురంలో హైపర్ ఆది ప్రచారం

ప్రజాశక్తి-పిఠాపురం

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే గా పోటీ చేస్తునందుకు ఆయనకు కు మద్దతుగా హైపర్ ఆది శుక్రవారం స్థానిక 1,3 వార్డుల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో గిరీష్,చల్లా లక్ష్మీ,కె తాతీయ్యలు,చెల్లుబోయిన సతీష్ కూటమి నాయకులు త్ణదితరులు పాల్గొన్నారు.

14న అంబేద్కర్ జయంతి వేడుక

ప్రజాశక్తి-కాకినాడ

ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి ని నిర్వహిస్తామని కాకినాడ జిల్లా కలెక్టర్ జె.నివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న ఉదయం 10 గంటలకు కాకినాడ ఇంద్రపాలెం లాకుల కూడలి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

14న మద్యం షాపులు మూసేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

రిపబ్లిక్ డే రోజున, గాంధీ జయంతి రోజున ప్రతి సంవత్సరం అమలు చేస్తున్న మద్యపాన నిషేధం ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున కూడా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ కు మద్యపాన వ్యతిరేక పోరాట సమితి జిల్లా నాయకులు ఎన్.సూర్యనారాయణ, వేమగిరి తలుపులయ్య వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఎపిలో మద్యపానం వలన అనేక పేద కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. ఏప్రియల్ 14న అంబేద్కర్ జయంతి రోజున కుడా పై విధంగా సంపూర్ణ మద్యనిషేదం అమలు జరిపి రాష్ట్రంలో అన్ని మద్యం దుఖాణాలను మూసివేయుటకు తగు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కలెక్టర్ నివాస్ కు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం అని పాస్టర్ రాజాజీ మాజీ మంత్రి ఎంఎల్ఎ కన్నబాబుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక వైద్య నగర్ కాకినాడ రూరల్ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి కన్నబాబు క్యాంప్ కార్యాలయంలో కాకినాడ గోడారిగుంట మూడో డివిజన్ కి చెందిన పాస్టర్ రాజాజీ ఆయను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం రాజాజీని కన్నబాబు సాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గంగారిన్ తదితరులు పాల్గొన్నారు.

మామిడి వ్యాపారుల పాకల తొలగింపు అన్యాయ

ప్రజాశక్తి-కోటనందూరు

జాతీయ రహదారి పక్కన రైతులు మామిడిపళ్లు అమ్ముకోవడానికి ఏర్పాటుచేసిన పాకలను తొలగించడం అన్యాయమని తుని సిఐటియు మండల కార్యదర్శి నెక్కిల్ల శ్రీనివాస్ అన్నారు. తుని నుంచి తేటగుంట గ్రామాల వరకు రోడ్లకు రెండు వైపులా స్థానికంగా ఉన్న రైతులు మామిడిపళ్లు అమ్మడానికి కోసం దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్నారు. మామిడి పళ్ళు చెడిపోకుండా ఉండాలని దుకాణం పైన పాకలు తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. రైతులు వేసుకున్న పాకలను హైవే సిబ్బంది తొలగించడంతో రైతులు విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు రైతులు సిఐటియు మండల కార్యదర్శి నక్కల శ్రీనివాస్ కు బాధిత రైతులు వివరించారు. మామిడి రైతులపై హైవే సిబ్బంది మానవతా దక్పథంతో ఆలోచించి పాకలు ఏర్పాటుకు సహకరించాలని ఆయన కోరారు.

15న పెద్దాపురం మండల సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండల పరిషత్ సర్వ సభ్య సాధారణ సమావేశం ఈనెల 15న ఉదయం 10:30 గంటలకు ప్రారంభం అవుతుందని ఎంపిడిఒ జి.ఉషారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు పెంకే సత్యవతి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండల పరిధిలోని 23 గ్రామాలకు సంబంధించిన సమస్యలపై చర్చిస్తారన్నారు ప్రజా ప్రతినిధులు,అధికారులు, సిబ్బంది హాజరు కావాలన్నారు.

జనసేనలో చేరికలు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

వైసిపికి రాజీనామా చేసిన బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ దినవహి పేరుబాబు, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మానేపల్లి బాబ్జి శుక్రవారం జనసేన లో చేరారు. కాకినాడ రూరల్ గంగరాజు నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి పంతం నానాజీ వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

జిజిహెచ్ మెస్ వర్కర్ల బకాయిలు చెల్లించాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో రోగులకు భోజనం వండి వడ్డించే మెస్ కార్మికులకు రెండు నెలల జీతం మెస్ కాంట్రాక్టర్ తక్షణమే చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక లేబర్ ఆఫీస్ వద్ద మెస్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ జిజిహెచ్ లో పనిచేస్తున్న మెస్ కార్మికులకు రెండు నెలల నుంచి కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా 12 నెలల నుంచి పిఎఫ్, ఇఎస్ఐ కార్మికుల జీతం నుంచి మినహాయించుకుని పిఎఫ్ బోర్డుకు జమ చేయడం లేదన్నారు. తక్షణమే కార్మికుల బకాయి జీతం విషయంలో లేబర్ అధికారులు, పిఎఫ్ అధికారులు బకాయి పిఎఫ్ విషయంలో కలగజేసుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. బకాయి జీతాలు చెల్లించే విషయంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు కూడా పలుదఫాలు కలిసి విన్నవించామన్నారు. వారు కాంట్రాక్టర్కు చెల్లించవలసిన బిల్స్ అన్ని నిలుపుదల చేస్తామని కార్మికులకు జీతం, ఇతర సమస్యలు పరిష్కరించాకే కాంట్రాక్టర్ కు బిల్స్ కూడా చెల్లిస్తామని అన్నారని తెలియజేశారు. జీతాలు త్వరగా చెల్లించే దానికి చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌ను యూనియన్ నాయకత్వం కోరిందని అన్నారు. కార్మికుల జీతాలు, పిఎఫ్ ఈఎస్ఐ లు వెంటనే చెల్లించకపోతే ప్రత్యక్షంగా పోరాటానికి సిద్ధపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వై.శంకర్, ఎ.ఏడుకొండలు, వై శ్రీను, వీరబాబు, కృష్ణ, శ్రీను మొదలైన వారు పాల్గొన్నారు.



లేబర్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

ఎస్ఎఫ్ఐ మోడల్ 'ఇఎపిసెట్'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుండి 20 వరకు నిర్వహిస్తున్న అన్ లైన్ మెడల్ ఇఎపిసెట్ పరీక్షను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ను జెన్‌టియుకె ఉపకులపతి ప్రొఫెసర్ జివిఆర్.ప్రసాద్ రాజు శుక్రవారం ఆవిష్కరించారు. వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఎస్ ఎఫ్ ఐ నిర్వహిస్తున్న మెడల్ పరిక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎమ్.గంగాసూరిబాబు మాట్లాడుతూ విద్యార్థులో ఉన్న మేధాశక్తి వెతికి తీయడం కోసం వారికీ పరిక్ష పై అవగాహన తీసుకురావడం కోసం గత 23 సంవత్సరాల నుండి చుక్కా రామయ్య, కెఎస్. లక్ష్మణరావు పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహిస్తురన్నారు. పరీక్షల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర అధ్యక్షా, కార్యదర్శులు ఎ.సంజయ్, ఎ.వాసుదేవ్, నగర నాయకులు జయరాం, రోహిత్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ప్రసాద్‌రాజు

ఆదిత్య ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడుగ్రామంలో గల పునరావాస కేంద్రం (ఆలంబన రిహాబిలిటేషన్ సెంటర్) నందు గల ఎయిడ్స్ బాధితులకు పౌష్టికాహారం అందించడం కొరకు పోషక విలువలు కలిగిన పప్పు దినుసులను పంపిణీ చేశామని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒక రూపాయి ఫండ్‌తో సుమారు రూ.10వేల విలువైన పౌష్ఠిక ఆహారం ఏర్పాటు చేశామరి డాక్టర్ ఎమ్. రఘునాథ్ తెలియజేశారు. కార్యక్రమంలో 40 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. పౌష్టికాహార విలువల గురించి ఎయిడ్స్ బాధితులకు తెలియజేసినందుకు. రమేష్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.వో డాక్టర్ ఎమ్.రఘునాథ్, ఎస్.గోపి సాయి రామ్ మరియు 40 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని జై భీమ్ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఏలేశ్వరంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో జిల్లా నలమూలల నుంచి 24 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజులు పాటు సాగే ఈటోర్నమెంట్ను టిడిపి నేత చలమయ్య, వార్డు కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో క్వారీ కార్మిక సంఘం జిల్లా నాయకుడు కొప్పుల నాగభూషణం, జై భీమ్ యూత్ కన్వీనర్ వార్డ్ కౌన్సిలర్ కోణాల వెంకటరమణ, సభ్యులు పాల్గొన్నారు.

ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల్లో వర్క్‌షాప్

ప్రజాశక్తి-గండేపల్లి


పాల్గొన్న విద్యార్థినులు, ప్రముఖులు

సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల్లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, టెక్నెక్స్, ఐఐటి, వారణాసి వారి సంయుక్త ఆధ్వర్యంలో అడ్వాన్స్డ్ ఆటోమొబైల్ మెకానిక్స్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు శుక్రవారం తెలియజేశారు. ముఖ్య అతిథిగా శశాంక్ పాట్లోళ్ల కార్పోరేట్ ట్రైనర్ టెక్నిక్స్ ఐఐటి వారణాసి వారు విచ్చేశారన్నారు. కృష్ణారావు మాట్లాడుతూ ఇటువంటి సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించడంలో తమ కళాశాల ఎప్పుడూ ముందుంటుందని వాటి ద్వారా విద్యార్థులు అనేక సాంకేతిక నైపుణ్యాలను నూతన పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చన్నారు. శశాంక్ పాట్లోళ్ల మాట్లాడుతూ అడ్వాన్స్డ్ ఆటోమొబైల్స్ టెక్నాలజీ నేర్చుకోవడం ద్వారా కలిగే అవకాశాలను ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ మేనేజ్మెంట్ ఎంవి.హరనాథ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, ప్రిన్సిపల్ కెసత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ జి.నరేష్, వివిధ విభాగాధిపతులు, కార్యక్రమ కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు అవగాహనపై సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి-యానాం

పుదుచ్చేరి ఏకైక లోక్సభ స్థానానికి ఏప్రిల్ 19న ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో యానాంలో ఓటుపై అవగాహన కల్పించేందుకు రిటైర్డ్ ఉపాధ్యాయుడు రామ సుబ్రహ్మణ్యం సైకిల్ పై ర్యాలీ చేశారు. ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద ఉదయం ఎనిమిది గంటల నుంచి సైకిల్ పై ర్యాలీని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్, పరిపాలన అధికారి మునిస్వామి ప్రారంభించారు. 100 శాతం పోలింగ్ నమోదయ్యేలా ఓటర్లకు సుబ్రహ్మణ్యం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దారు తండయుతాభాని తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశకి-జగ్గంపేట

జగ్గంపేట లో బాలాజీ జ్యుయలర్స్ వద్ద వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ చలివేంద్రం ను ఆర్యవైశ్య సేవ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త కొండబాబు ప్రారంభించి మంచినీళ్ళ, మజ్జిగ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వేసవికాలం నాలుగు నెలలు ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్ లు సమకూర్చిన మజ్జిగ మంచినీళ్ల ప్రతిరోజు పాదచార్లకు, ద్విచక్ర వాహనదారులకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మానేపల్లి బంగారాజు, వెంట్రా ప్రగడ గణేష్, కొత్త నాగ పండు తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరరావుకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు కు చెందిన బేత ఈశ్వరరావు ప్రత్తిపాడులో హై స్కూల్ విద్యాభ్యాసం ముగించుకుని, కాకినాడ ఎపిటిలో డిప్లమో పూర్తిచేసి, ఆంధ్ర పేపర్ మిల్లు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేశారు. అయినా విద్య మీద ఉన్న మక్కువతో ఎయు నుంచి ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ లో రీసెర్చ్ చేసి డాక్టరేట్ డిగ్రీ పొందారు. ఈ నేపథ్యంలో ప్రత్తిపాడు మునసీబ్ గారి రామాలయంలో చిన్ననాటి స్నేహితులు శుక్రవారం ఘనంగా ఈశ్వరరావును సన్మానించారు. కార్యక్రమంలో సింగిలిదేవి సత్తిరాజు, రాజా సింగ్ బాబు రాజు తదితరులు ఉన్నారు.

అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్న సిఐ

జనసేన అభ్యర్థి పంతం నానాజీ

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ సర్పవరం సిఐ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నారని కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ అన్నారు. ఆయన విలేకరులతో శుక్రవారం మాట్లాడారు. ఈనెల11న వాలంటీర్లు తో రహస్య సమావేశం ఏర్పాటు చేసిన వైసిపి నాయకులను వదిలేసి గేటు బయట నిలబడ్డ నాపై కేసులు కడతార అంటూ నానాజీ ప్రశ్నించారు. కాకినాడ రూరల్ ఎంఎల్ఎ వాలంటీర్లతో రహస్య సమావేశం ఏర్పాటు చేశారన్న సమాచారం రావడంతో అది నిజమో కాదో తెలుసుకోవడానికి నేను అక్కడికి వెళ్లి గేటు బయట నిలబడితే సర్పవరం సిఐ నాపై కేసులు కట్టడం దుర్మార్గమని పంతం నానాజీ అన్నారు. సర్పవరం సిఐ వ్యవహారశైలి పై జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ను కలిసి మాట్లాడుతానని నానాజీ తెలిపారు. వైసిపి నాయకుల మాయలో పడి వాలంటీర్లు తమ భవిష్యత్ ను పాడుచేసుకోవద్దని టిడిపి నాయకుడు కటకం శెట్టి ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో గురువారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని వరుపుల తమ్మారావు ఫౌండేషన్ అధ్యక్షురాలు వరుపుల సత్య ప్రభ అన్నారు. ఆమె శుక్రవారం నిరాశ్రయులైన బాధితులను పరామర్శించారు. తక్షణ సహాయంగా ఆమె నగదు, బియ్యం, నిత్యవసరాలు, వస్త్రాలు అందజేశారు. తమ ఫౌండేషన్ ద్వారా బాదిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

పరీక్షల నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి-పెద్దాపురం

సమ్మేటివ్ అసిస్టెంట్ -2 పరీక్షలలో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో 6,7,8,9 తరగతుల విద్యార్థులకు నిర్వహిస్తున్న టెస్ట్ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ ఫారెన్ లాంగ్వేజ్(టోఫెఎల్) పరీక్షను జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మండల విద్యాశాఖ కార్యాలయాన్ని కూడా సందర్శించి మండల పరిధిలో నిర్వహిస్తున్న నాడు - నేడు పనులపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా అన్ని పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి- 1 ఈ ప్రభాకర శర్మ పాల్గొన్నారు.

వసతి గృహంలో సౌకర్యాల లేమి

- పాడైన కిటికీలు, తలుపులు
- టాయిలెట్లు లేక ఆరుబయటే స్నానాలు
- అధ్వానంగా మరుగుదొడ్లు
- కటిక నేలపై నిద్ర,
- చర్మ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని. హసన్‌బాదలో గ్రామంలో గల ప్రభుత్వ బాలుర సంక్షేమ వసతి గృహం లో వసతులు కరువయ్యాయి. దీనితో విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇవి.. రామచంద్రపురం మండలంలోని ద్రాక్షారామ సమీపంలో గల హసన్‌బాద గ్రామంలో 2009 లో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇక్కడ బాలుర హాస్టల్ నిర్మించారు. సుమారు 100 మంది విద్యార్థులు ఉన్న ఈ హాస్టల్లో సరైన వసతులు లేవు. ఇక్కడ బాత్రూమ్‌లు, మరుగుదొడ్లు పూర్తిగా పాడైపోయాయి. దీంతో విద్యార్థులంతా ఆరుబయటే సామూహిక స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతోపాటుగా కిటికీలు తలుపులు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో పగలు ఈగలు రాత్రి దోమలతో


చర్మవ్యాధులను చూపుతున్న విద్యార్థులు


పాడైన కిటికీలు

విద్యార్థులు మరింత ఇక్కట్లు పడుతున్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్స్ కూడా సరిగా లేకపోవడంతో వారంతా నేలపై నిద్రిస్తున్నారు. దీంతో విద్యార్థులకు పలు రకాల చర్మ వ్యాధులు, దురద లు వస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. అదేవిధంగా హాస్టల్ భవనం లీకై అక్కడక్కడ వర్షం కూడా వస్తోందని విద్యార్థులు తెలిపారు. దీనిని తోడు హాస్టల్లో పారిశుధ్యం కూడా లోపించిందని తమ గదులుతామే ఊడ్చుకోవాల్సి వస్తోందని విద్యార్థులు తెలియజేశారు. దీనిపై అధికారులు స్పందించి హాస్టల్లో మరుగుదొడ్లు కొత్త వాటిని నిర్మించాల ని, విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని, కిటికీలు, తలుపులు కొత్తవి ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు చర్మ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా పారిశుధ్యన్ని మెరుగుపరచాలని విద్యార్థులు తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం : వార్డెన్ శ్రీనివాసరావు

హసన్ బాద గ్రామంలో గల ప్రభుత్వ హాస్టల్ వసతులపై పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని వార్డెన్ శ్రీనివాసరావు 'ప్రజాశక్తి'కి తెలిపారు. టాయిలెట్లు


హాస్టల్‌ని బాత్రూమ్‌ల పరిస్థితి ఇలా.

చాలాకాలంగా—డైపోయి ఉన్నాయని, కిటికీలు తలుపులు మరమ్మతులకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లామని వివరించారు. ఈ వేసవిలో ఆధునికీకరణ పనులకు రూ.2 లక్షలు మంజూరు చేస్తానన్నారని, నిధులు మంజూరైన తర్వాత పనులు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు నవంబర్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఏ విధమైన బిల్లులు విడుదల కాలేదని దీంతో హాస్టల్ నిర్వహణ కష్టంగా ఉంటుందని ఆయన వివరించారు. విద్యార్థుల చర్మ వ్యాధులపై వైద్యులకు చూపిస్తామని ఆయన తెలియజేశారు


హాస్టల్లో నేలపై నిద్రిస్తున్న విద్యార్థులు

ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కీలక ప్రక్రియ అయిన ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని మూడవ అంతస్తు నందు భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఇవిఎం)ను అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించే రాండమైజేషన్ ప్రక్రియను శుక్రవారం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శుక్లా పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి అంశాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ర్యాండమైజేషన్ ద్వారా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియోజకవర్గాలకు కేటాయిస్తూ వాటిపై ఆయా నియోజకవర్గాల స్టిక్కర్లు అతికించడమే కాకుండా వివరాలను స్కానింగ్ చేసి అన్ లైన్ లో అప్లోడ్ చేసే ప్రక్రియను చేపట్టారు. ప్రస్తుతం కేటాయించిన ఇవిఎంల జాబితా మరియు పోలింగ్ సిబ్బంది జాబితాలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందిస్తామనారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఆయా అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులకు అందిస్తామన్నారు. అలాగే సిబ్బంది కూడా ర్యాండ మైజేషన్ ప్రక్రియ ప్రకారం కేటా యించబడిన అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు రిపోర్ట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ శర్మ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్ మధుసూదన్‌తో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు విద్యా సంక్షేమ ఇంజనీరింగ్ విభాగం డిఇ సుబ్బరాజు తో పాటు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా



మాట్లాడుతున్న ప్రభాకరరావు

పారదర్శకంగానే సీట్ల కేటాయింపు : కామన

ప్రజాశక్తి-మండపేట

కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేసినవారిపై చర్యలు తప్పవని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో మూడు ఎస్‌సి రిజర్వుకాగా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో మూడు బిసిలకు కేటాయించి పక్కగా ఎటువంటి అవినీతికి తావులేకుండా పార్టీ టిక్కెట్లు కేటాయించారన్నారు. గురువారం అమలాపురంలో జరిగిన జిల్లా సమావేశంలో పార్టీ నుంచి సస్పెండ్ అయిన ఇసుకపట్ల సతీష్, అతని తల్లి శ్యామలలు గతంలో రామచంద్రపురంలో అవినీతికి పాల్పడి పార్టీ నుంచి సస్పెండ్ గురైన వారు పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సస్పెండ్ అయిన వారికి పార్టీ టిక్కెట్‌లు కేటాయించబోరన్నారు. ఇతర పార్టీలతో కుమ్మక్కై వారు కాంగ్రెస్ పార్టీపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారని టిక్కెట్లు కేటాయింపులో ఎటువంటి అవకతవకలకు పాల్పడలేదని టిక్కెట్ల కేటాయింపులో అవినీతికి పాల్పడినట్లు నిరూపిస్తే రాజకీయాలనుండి శాశ్వతంగా తప్పుకుంటానని కామన అన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి-అంబాజీపేట

ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని పి.గన్నవరం నియోజకవర్గ వైసిపి అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. శుక్రవారం మండల శాఖ అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మౌలిక వసతులు సమస్యలు తెలుసుకుని వారి పరిష్కారానికి హామీలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మి, నక్కా వెంకటేశ్వరరావు, దొమ్మేటి సత్యమోహన్,మెళ్ళం ప్రసాద్, ఆయా గ్రామశాఖ అధ్యక్షకార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, ప్రచారంలో పాల్గొన్నారు.


విప్పర్తికి స్వాగతం పలుకుతున్న మహిళలు


సునీత దంపతులకు టిడిపిలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబు

టిడిపిలోకి బండారులంక సర్పంచ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలం బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత, ఏడుకొండలు టిడిపిలోచేరారు. శుక్రవారం కిమ్స్ మెడికల్ కాలేజీలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటివరకు ఆమె అధికార వైసిపిలో కొనసాగినప్పటికీ పార్టీ మారడంతో చర్చనీయాంసంగా మారింది. కార్యక్రమంలో అమలాపురం టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ తదితరులు ఉన్నారు.

వెంకన్న కల్యాణోత్సవాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాల ను అధికారులంతా సమన్వయంతో కలిసి పనిచేసే విజయవంతం చేయాలని కొత్తపేట ఆర్‌డిఒ జివివి. సత్యనారాయణ అధికారి యంత్రాంగాన్ని ఆదేశించారు వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సాయంత్రం వెంకన్న ఆలయ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18 నుండి 24వ తేదీ వరకు వారం రోజులు పాటు కల్యాణమహోత్సవాలు జరుగుతాయన్నారు. 19 తేదీన శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవాలకు యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఎల్‌డిఒ రాజేశ్వరరావు, జిల్లా దేవాదాయ శాఖ అధికారి మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

అంకంపాలెంలో ప్రజాగళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలం లోని అంకంపాలెం గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.


పాపారావును, రాజాను సత్కరిస్తున్న ముస్లిం పెద్దలు

పాపారావు, రాజాలకు ముస్లిం పెద్దలు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక ఖండ్రిగ వద్ద వున్న మసీద్ నందు రంజాన్ వేడుకలలో భాగంగా స్థానిక సర్పంచ్ భర్త, వైసిసి నేత నాతి లావణ్య కుమార్ రాజాను, ప్రముఖ పారిశ్రామికవేత్త, స్థానిక శ్రీమంతుడు వంటిపల్లి పాపారావును ముస్లిం సోదరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. భక్తి శ్రద్ధలతో ప్రత్యేక నమాజ్ ఆచరించారు. మసీద్ పరిసరాలను పంచాయతీ సిబ్బంది సహకారంతో శుభ్రపరచి, శానిటేషన్ ఏర్పాట్లు చేయించినందుకు కుమార్ రాజాను ప్రత్యేకంగా కొనియాడారు. అలాగే మసీదు అభివద్ధికి ముస్లిం సోదరుల అవసరాలకు అనుగుణంగా స్పందించి నేనున్నానంటూ ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న పాపారావుకు అభినందనలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శిరోముండనం కేసు తీర్పు 16 కు వాయిదా

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సష్టించిన వెంకటాయపాలెం దళితుల శిరోమండనం కేసు విచారణ 16కు వాయిదా పడింది. ఈ కేసులో విచారణ ఇప్పటికే పూర్తయిన సందర్భంగా ఈనెల 12న తుది తీర్పు వెలువరిస్తామని విశాఖలోని ఎస్సి, ఎస్టి ప్రత్యేక న్యాయస్థానం ఇటీవల వెల్లడించింది. 28 ఏళ్లుగా దళితులు ఈ కేసులో న్యాయం కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో శుక్రవారం తీర్పు వెలువడుతుందని ఎదురు చూశారు. అయితే ప్రత్యేక న్యాయస్థానం జడ్జి శుక్రవారం సెలవుపై వెళ్లడంతో ఈ కేసును ఈనెల 16కు వాయిదా వేశారు. 16 వచ్చే తీర్పు కోసం దళితులు ఎదురుచూస్తుండగా మరోవైపు ఇందులో ప్రధాన నిందితుడైన తోట త్రిమూర్తులు మండపేట నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించి ఈ తీర్పు కీలకం కానుంది.



గోకవరంలో రాజీనామా పత్రాలు అందిస్తున్న వాలంటీర్లు

పలువురు వాలంటీర్ల రాజీనామా...

ప్రజాశక్తి - కాట్రేనికోన

పంచాయతీ పరిధిలోని నాలుగు సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 44 మంది వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. వైసిపికి సేవ చేసేందుకు వాలంటరీ ఉద్యోగం తమకు ఆటంకముగా ఉందని అందుకే స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి వైసిపి ఎన్నికల ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటామని తెలిపారు .ఈ సందర్భంగా 44 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస కు శుక్రవారం అందజేశారు.

గోకవరం : గోకవరం మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీలకు స్వచ్ఛందంగా రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయడానికి, ఎంఎల్‌గా తోట నరసింహంను, ఎంపీగా చలమలశెట్టి సునీల్‌ని గెలిపించుకోవడానికి మండలంలోని స్వచ్ఛందంగా వైసీపీ ప్రభుత్వనికి మద్దతు పలకడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామన్నారు. మండలంలోని రంపఎర్రంపాలెం సచివాలయం-1,2లలో వాలేంటీర్లు శుక్రవారం పంచాయతీ సెక్రటరీ గోవింద్‌కు రాజీనామా పత్రాలు అందించారు.

దేవరపల్లి రూరల్ : దేవరపల్లి పంచాయితీ పరిధిలోని మూడు సచివాలయాలయాలాకు చెందిన 31 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. సచివాలయం 1, వద్ద పంచాయతీ కార్యదర్శి నిట్టా రవి కిషోర్‌కు రాజీనామా పత్రాలను అందజేశారు.

గణిత శాస్త్రంలో మూర్తికి పిహెచ్‌డి

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గణితశాస్త్ర విభాగంలో డాక్టర్ సిహెచ్.శ్రీనివాసులు పర్యవేక్షణలో పరిశోధన చేసిన రీసెర్చ్ స్కాలర్ డివిఎస్ఎస్ఆర్.మూర్తికి విసి పద్మరాజు పిహెచ్‌డిని ప్రదానం చేశారు. కెల్లర్ బాక్స్ వద్దతి ఉపయోగించి రసాయనక ప్రతిచర్యలతో వివిధ రకములైన ఐదు నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్‌పై సంఖ్యాత్మక విశ్లేషణ ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ టి.హైమావతి మాట్లాడారు. ఈ పరిశోధన వల్ల వివిధ పారిశ్రామిక, ఇంజినీరింగ్ రంగాల్లో ఉపయోగించే నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ ప్రసరణ వల్ల హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ ఎలా జరుగుతుందో తెలుస్తుందన్నారు. రీసెర్చ్ సూపర్‌వైజర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ పరిశోధనలో ఉపయోగించే నాన్ న్యూటోనియన్ ఫ్లూయిడ్స్ ప్రస్తుతం వైద్య విభాగంలో క్యాన్సర్ కణాలను నిర్ధారించడానికి, మూత్రపిండాల్లో రోగ నిర్ధారణకు తదితర పరీక్షలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సుధాకర్, ఆర్ అండ్ డి విభాగాధిపతి రమణేశ్వరి, ప్రిన్సిపల్ విజయనిర్మల, పి.వెంకటేశ్వరరావు, జి.చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో తిరుమల ప్రభంజనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం



ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో తిరుమల విద్యాసంస్థల అధినేత తిరుమలరావు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని తిరుమల జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో 470కి 466 మార్కులు 12 మంది విద్యార్థులు సాధించారన్నారు. జె.శ్రీసాయిబృంద, బి.ఉమాశ్రీ, కె.హేమంత్, కె.ప్రజ్ఞ, సిహెచ్.పూజిత సాయి, ఎన్.కావ్యశ్రీ, ఐ.పద్మప్రియ, ఎం.దీపికరాజ్‌కుమారి, ఎం.ఆయేషా సిద్దిఖ్, ఎ.పద్మిని, కె.సాయిసృజన, బి.యశ్వంత్ లోవస్వామి ఈ ఘనత సాధించారన్నారు. 464 పైన 191 మంది, 460పైన 732 మంది, 450పైన 1688 మంది సాధించారని తెలిపారు. 98.85 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. బైపిసి విభాగంలో 440కి 436 మార్కులు నలుగుగురు విద్యార్థులు ఎల్.ప్రవల్లిక, ఆర్ సుచి, పి.సాయిఅవినాష్, ఎ.దివ్య మానస సాధించారని తెలిపారు. 433 పైన 62 మంది, 430 పైన 120 మంది, 400 పైగా మార్కులు 348 మంది సాధించారన్నారు. 99.06శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలియజేశారు.

సీనియర్ ఇంటర్ ఎంపిసి. విభాగంలో 1000 మార్కులకు కె.బేబిజాగృతికి 990 మార్కులు, ఎం.దేవి వైష్ణవికి 990 మార్కులు, 15 మంది విద్యార్థులకు 989 మార్కులు, 110 మంది విద్యార్థులకు 985 మార్కులుపైన, 384 మంది విద్యార్థులకు 980 మార్కులుపైన, 1,465 మంది విద్యార్థులకు 950 మార్కులతో 99.88 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. బైపిసి విభాగంలో 1000 మార్కులకు ఎన్.రాధాకృష్ణ, ఎం.టెస్సాఫ్రాన్సిస్, డి.నవీన్‌తేజ, పి.జ్ఞానశ్రీ 989 మార్కులు సాధించారన్నారు. 58 మంది విద్యార్థులు 980 పైన, 125 మంది విద్యార్థులు 970 పైన, 227 మంది విద్యార్థులు 950 మార్కులుపైన సాధించారని తెలిపారు. 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమల రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు, ప్రిన్సిపల్ వి.శ్రీహరి, విద్యాసంస్థల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

మహిళా సాధికారత, కౌలు రైతుల భద్రతే లక్ష్యం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం



మహిళా సాధికారత, కౌలు రైతుల భద్రతే లక్ష్యంగా పనిచేస్తానని స్వతంత్ర అభ్యర్థి కస్తూరి సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఏ పార్టీ మద్దతు లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా వస్తున్న తనకు ఎన్నికల కమిషన్ సింహం గుర్తు కేటాయించిందన్నారు. నియోజకవర్గంపై తనకు పూర్తిస్థాయి పట్టుందన్నారు. తనను నమ్మి నియోజకవర్గ ప్రజలు విజయాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. తాను గెలిచాక, అధికారంలో ఏ పార్టీ ఉన్నా వారితో సఖ్యతగా ఉంటూ, నియోజకవర్గానికి కావాల్సిన వనరులు సమకూరుస్తానన్నారు. అధికార వైసిపి, కూటమి అభ్యర్థులు నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించకుండా, అలవికాని హామీలు గుప్పిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో కనీసం 100 వరకు కుటీర, చిన్న తరహా పరిశ్రమలు మహిళలు నిర్వహిస్తున్నారన్నారు. వారికి చేయూతను ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. రైతులు కొనే పురుగుమందులపై పొందుతున్న జిఎస్‌టి, రైతులు అమ్ముతున్న పంటకు ఎందుకు వర్తించదని ప్రశ్నించారు.



ముస్లిములతో మాట్లాడుతున్న మురళీధర్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

ప్రజాశక్తి- కడియం

దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమని ఆ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ అభ్యర్థి బాలేపల్లి మురళీధర్ అన్నారు. ఆయన శుక్రవారం కడియం మసీదులో జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు షేక్ సలీం, సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశాన్ని అధోగతి పాలు చేస్తే, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహ్మద్ సర్కార్ భాషా, యాకూబ్, షేక్ గౌస్, షేక్ బాషా, వల్లీ, షేక్ పెద్ద, షేక్ అబ్దుల్లా, రహీం, మౌలాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉలిశెట్టి సత్తిబాబు, మండల రాజు, స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మెయిన్ రోడ్డులో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

అభివృద్ధి అంటూ అవగాహనా రాహిత్యంతో రాజమండ్రి మెయిన్ రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ కారణంగా పలు సమస్యలు ఉత్పన్నమైన సంగతి తెలిసిందే. ఏదైనా ప్రమాదం జరిగిన నేపథ్యంలో ఫైర్ ఇంజన్, అంబులెన్స్ వంటి అత్యవసర వాహనాలు వచ్చేందుకు వీలు లేకుండా ఈ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారని టిడిపి నాయకులు మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావుతో పాటు జనసేన, బిజెపి నాయకులు నగర పాలక సంస్థ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. అంతే కాకుండా ఈ సెంట్రల్ లైటింగ్ వల్ల స్థానిక వ్యాపారులు కూడా పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కమిషనర్ సెంట్రల్ లైటింగ్‌ను తీసివేయించారు. మెయిన్ రోడ్డుకు మధ్యలో వివిధ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అసలే ఇరుకుగా ఉన్న మెయిన్ రోడ్డు ఇంకా ఇరుకుమయంగా మారి నడిచేందుకు కూడా ఖాళీ ఉండటల్దేన్నారు. అందువల్ల రోడ్డు మధ్యలో వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారవు నగర పాలక సంస్థ కమిషనర్, ట్రాఫిక్ డిఎస్‌పిని లిఖిత పూర్వకంగా కోరారు.

టిడిపికి ఓట్లు అడిగే హక్కు లేదు

ఎంపీ మార్గాని భరత్‌రామ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అంటే ప్రజలకు ఒక నమ్మకం, ఒక భరోసా అని, టిడిపికి ఓటు అడిగే నైతిక హక్కుల ఏదని ఎంపీ, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని 39వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. వార్డులో సమస్యలు అడిగి తెలుసుకునానరు. వార్డు పర్యటనకు వచ్చిన ఎంపీకి మహిళలు హారతులిచ్చి, తిలకం దిద్ది స్వాగతం పలికారు. కొన్ని వీధుల్లో పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ సిఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపాయన్నారు. పేదల జీవన ప్రమాణం మెరుగుపడిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే కలలు కన్న సమ సమాజ స్థాపన దిశగా జగన్మోహన్‌రెడ్డి పాలన కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వెల్లివిరుస్తోందని చెప్పారు. నిరుపేదల సొంతింటి కల సాకారానికి సిఎం రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలిచ్చారని తెలిపారు. రాజమండ్రిలో మొత్తం 40 వేల కుటుంబాలకుపైగా ఇళ్ల పట్టాలిస్తే.. సహించలేక టిడిపి నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఫేక్ పట్టాలంటున్నారని, అటువంటి ఖర్మ తమకు లేదన్నారు. ఇటువంటి ఆరోపణలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని, నిరుద్యోగ సమస్య తీరుస్తానని, నిరుద్యోగ భృతి కల్పిస్తానంటూ చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశాడన్నారు. ఇప్పుడు మళ్లీ ప్రజాకర్షిత కొత్త స్కీమ్‌లతో ఓట్లు అడిగేందుకు వస్తున్నారన్నారు. అసలు ప్రజలను ఓటు అడిగే హక్కు టిడిపికి లేదన్నారు. 2014లో టిడిపి ఎంపీగా మురళీమోహన్ గెలిచారని, తరువాత ప్రజలకు ముఖం చూపించలేదన్నారు. రాజమండ్రి నగరానికి ఆయన చేసిందేమీ లేదన్నారు. 2019 ఎన్నికలలో ఎంఎల్ఎగా ఆదిరెడ్డి భవాని గెలిచారని, అనంతరం ముఖం చాటేశారన్నారు. ఇప్పుడు ఆమె భర్త ప్రజల వద్దకు వచిచ ఓట్ల కోసం రకరకాల హామీలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ఆదిరెడ్డి కుటుంబం 16 ఏళ్లుగా రాజకీయ పదవులు పొందినా, నగరానికి చేసిందేమీ లేదన్నారు. ఆదిరెడ్డి కుటుంబాన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. తాను ఎంపీగా రాజమండ్రి నగరాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దానని, ఎంఎల్ఎగా గెలిచిన తరువాత మరింత అభివృద్ధి చేసి 'విశ్వ నగరం'గా ప్రపంచ పటంలో ఒక ప్రత్యేక స్థానం వచ్చేలా కషి చేస్తానన్నారు. అభివృద్ధిని చూసి వైసిపికి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి లంకా ప్రసాద్, ప్రముఖులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న వైసిపి అభ్యర్థి, ఎంపీ భరత్